క్లుప్తంగా

ఎస్‌ఐగా వెంకటనారాయణ



అమడగూరు: ఎస్‌ఐగా వెంకటనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికలకు ముందు అమడగూరు మండలంలో విధులు నిర్వహిస్తూ ఈసీ ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా నగరికి బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి మగ్బూల్‌బాషా ఎస్‌ఐగా ఉంటున్నారు. తాజాగా ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా తిరిగి అమడగూరుకు వచ్చి బాధ్యతలను స్వీకరించారు. శాంతిభద్రతలను కాపాడేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని నూతన ఎస్‌ఐ పేర్కొన్నారు.

పరామర్శ



పుల్లారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని పులేటిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుల్లారెడ్డి తన పొలంలో ట్రాక్టర్‌తో దున్నుతుండగా ట్రాక్టర్ తిరగబడి గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సాయంత్రం మృతుడి గ్రామానికి వెళ్లారు. పుల్లారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోవిందరెడ్డితో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

శుభకార్యం

ఓడీచెరువు: మండలంలోని కొండకమర్లకు చెందిన వెంకటనారాయణ కుమారుడు హరీష్ కుమార్, స్రవంతి వివాహానికి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తండ్రి వెంకటరామిరెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ప్రెసిడెంట్ రామసుబ్బారెడ్డి, సర్పంచ్ జగన్‌మోహన్‌చౌదరి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ఓడీచెరువు: మండలంలోని టి.కుంట్లపల్లి ఉన్నత పాఠశాలో 2023–24లో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు సునీల్, పావని, సుప్రియకు వరుసగా రూ.ఐదు వేలు, రూ.మూడు వేలు, రూ.రెండు వేలను అదే పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు బాబాఫక్రుద్దీన్ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఆ టీచర్ ఔనత్యాన్ని గ్రామస్తులు మెచ్చుకొన్నారు. భవిష్యత్‌లో కూడా ప్రోత్సాహక బహుమతులు అందజేస్తానని, విద్యార్థులు కష్టపడి చదవాలని ఆయన కోరారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం



చెన్నేకొత్తపల్లిలో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి: 78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా చెన్నేకొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. పారిశుధ్య కార్మికులుగా పని చేస్తున్న నరసింహులు, చంద్రశేఖర్, నరసమ్మ, సుబ్బమ్మ, ముత్యాలమ్మను శాలువాలు కప్పి, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ధనుశ్రీ,, కార్యదర్శి శ్యామల, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

బత్తలపల్లి: మండలంలోని చిత్రావతి నది, ఇతర ప్రాంతాల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని బత్తలపల్లి ఎస్‌ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లపైన కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ చిత్రావతి నది నుంచి ఇసుకను అక్రమంగా తరలించి రామాపురం వద్ద డంప్ చేసి అక్కడ నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందుకుని సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. అక్కడున్న ఐదు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారిలో టీడీపీ నేతల హస్తం ఉన్నట్లు సమాచారం.

మురిసిన త్రివర్ణం

సాక్షిబృందం: 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గురువారం ధర్మవరం, పుట్టపర్తి , కదిరి నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. దేశ స్వాతంత్య్రం కోసం పోరాటాలు చేసిన యోధుల త్యాగాలను వక్తలు గుర్తు చేశారు. దేశ నాయకుల వేషధారణలు, చిత్రపటాలతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్కృతీ కళాశాల విద్యార్థులు



తనకల్లు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతుల ప్రదానం



కదిరి ప్రభుత్వ ఆస్పత్రిలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట



ఎన్‌పీకుంట ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎంపీపీ రాము



బత్తలపల్లి: మదీనా మసీదులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ముస్లింలు



పుట్టపర్తిలోని సత్యసాయి విద్యాసంస్థల్లో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న ట్రస్ట్ సభ్యుడు రత్నాకర్



ధర్మవరం: జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి



ధర్మవరం: జాతీయ గీతాలకు నృత్యం చేస్తున్న యశోద పాఠశాల విద్యార్థులు



గాండ్లపెంట పోలీస్‌స్టేషన్‌లో..



ధర్మవరం: మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి



క్రీడాపోటీల్లో పాల్గొన్న బెస్ట్ యూనివర్శిటీ విద్యార్థులు



ముదిగుబ్బ: మండల పరిషత్ కార్యాలయంలో...



తాడిమర్రిలో ర్యాలీ చేస్తున్న దృశ్యం



నల్లచెరువు మండల పరిషత్ కార్యాలయంలో..



ధర్మవరం: రూపారాజా పీసీఎంఆర్ పాఠశాలలో దేశభక్తి గీతాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు



అమడగూరులో గాంధీ చిత్రపటానికి పూజలు చేస్తున్న ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, అధికారులు



నల్లమాడ తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న అధికారులు, సిబ్బంది



ఓడీచెరువు విజ్ఞాన్ పాఠశాలలో స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు



పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి



బుక్కపట్నం మండలం పాముదుర్తి స్కూల్‌లో జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి



పేరూరులో జాతీయ నాయకుల వేషధారణలో అక్షయ ఈ-టెక్నో స్కూల్ విద్యార్థులు



కేజీబీవీ విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ



చెన్నేకొత్తపల్లిలో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు

ఘనంగా గంగమ్మ ఆలయం ప్రారంభం



గంగమ్మ దేవతకు హారతి ఇస్తున్న రత్నాకర్, పాల్గొన్న నజీరా

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తిలో గంగమ్మ ఆలయాన్ని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె.రత్నాకర్ గురువారం ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితుడు సాయి స్వామి బృందం రెండు రోజుల పాటు గణపతి పూజ, పుణ్యాహ నవగ్రహ పూజలు,జపాల,గంగామాత,చండీ మాత హోమాలు నిర్వహించి, విగ్రహానికి ప్రాణ పతిష్ట చేశారు. రష్యా దేశానికి చెందిన నజీరా ఆధ్వర్యంలో రూ.1.50 కోట్లతో ఆలయాన్ని పునర్ నిర్మించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ సత్యసాయి భక్తురాలైన నజీరా బాబా సంకల్పంతో గంగమ్మ ఆలయ పునర్ నిర్మాణానికి పాటు పడటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పీసీ గంగన్న, పెద్ద గంగన్న, గంగాద్రి ఇంటర్నెట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు అనర్థదాయకం



మల్లిరెడ్డిపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తనకల్లు: బాల్య వివాహాలు అనర్థదాయకమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి అన్నారు. గురువారం మండలంలోని మల్లిరెడ్డిపల్లిలో బేటీ బచావో–బేటీ పడావోలో భాగంగా బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలు, గ్రామస్తులతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ.. బాలికలకు చిన్న వయస్సులోనే వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఆడబిడ్డలను బాగా చదివిస్తే వారికి సమాజంలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలను ఎవరైనా జరిపించాలని చూస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శైలజ, మహిళా కార్యదర్శి రిహానా, అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మ, శోభ, ఆదిలక్ష్మి, సుశీల, రెడ్డెమ్మ, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు వరలక్ష్మీ వ్రతం

బత్తలపల్లి: మండల కేంద్రమైన బత్తలపల్లిలోని వడ్డెర కాలనీలో కొలువైన మహాలక్ష్మీ దేవాలయంలో వరలక్ష్మీ వ్రతం వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు రమణయ్య తెలిపారు. శుక్రవారం ఉదయం 6 గంటలు నుంచి మహాలక్ష్మీ అమ్మవారికి అభిషేకాలు, 7 గంటల నుంచి కుంకుమార్చన, 8 గంటల నుంచి నిత్య పూజలు నిర్వహిస్తామని చెప్పారు. 10.30 గంటలకు పద్మావతి, శ్రీనివాసుని కల్యాణం, సాయంత్రం 3 గంటలు నుంచి అమ్మవారిని పుర వీధులలో ఊరేగింపు నిర్వహిస్తారన్నారు. భక్తాదులు తరలివచ్చి వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

ప్రయాణికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



చిత్రావతి నది వద్ద పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సింధూరరెడ్డి

పుట్టపర్తి టౌన్/అర్బన్: ప్రయాణికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సింధూరరెడ్డి అన్నారు. పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్‌లో పుట్టపర్తి – శ్రీశైలంకు నూతన ఆర్టీసీ బస్సును గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, డీపీటీఓ మధుసూదన్, డీఎం ఇనయతుల్లా, జనసేన ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, బీజేపీ అధ్యక్షుడు శేఖర్ ఉన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యసాయి భక్తులకు అనుకూలంగా పుట్టపర్తి నుంచి పుణ్యక్షేత్రాలకు బస్సు సర్వీసులు నడుపుతున్నామన్నారు. అనంతరం పుట్టపర్తి సమీపంలోని చిత్రావతి నదిలో కలుషితమవుతున్న మురుగు నీటి నిర్మూలనకు ప్రత్యేక పైప్‌లైన్ల పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, డీపీఓ విజయ్‌కుమార్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ లలితాబాయి, డీఎల్‌పీఓ శివకుమారి తదితరులు పుట్టపర్తి నియోజక వర్గంలోని 11 పంచాయతీలకు ట్రాక్టర్లను అందజేశారు. పంచాయతీలకు శుభ్రంగా ఉంచుకునేందుకు, చెత్తను డంపింగ్ యార్డులకు తరలించడానికి వీటిని ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయాల నోడలాఫీసర్ శివారెడ్డి, నాయకులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నల్లమాడ: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం 2024–2025లో పదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కో ఆర్డినేటర్ ఎం.ఆంజనేయులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఏఐ స్టడీ సెంటర్‌లో ప్రవేశాలున్నాయన్నారు. ఆసక్తి ఉన్నవారు 8179532604 నెంబరుకు సంప్రదించాలని ఆయన సూచించారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



ప్రియాంకకు మొబైల్‌ను అందిస్తున్న హెచ్‌ఎం వెంకటనాయుడు

బత్తలపల్లి: పదో తరగతి పరీక్షల్లో సోషియల్ సబ్జెక్టులో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు సోషియల్ ఉపాధ్యాయుడు గంగిరెడ్డి నగదు బహుమతులను అందజేశారు. గురువారం మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం వెంకటనాయుడు, ఎస్‌ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ కుళ్లాయప్ప, సుజాత చేతుల మీదుగా అందజేశారు. బండి ప్రియాంకకు రూ.5 వేలు విలువ చేసే మొబైల్, మంచి మార్కులు సాధించిన 13 మందికి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున నగదు పురస్కారాలను అందజేశారు. అదేవిధంగా గణితం, తెలుగులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అహ్మద్‌జాన్, రవీంద్ర కూడా రూ.1000 చొప్పున నగదు అందించారు.

బలిజ సేవా సంఘం నూతన కమిటీ ఎంపిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న బలిజ సేవా సంఘం నూతన కమిటీ సభ్యులు

నల్లచెరువు: మండలంలో బలిజ సేవా సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కదిరి బలిజ సేవా సంఘం నాయకుడు చింత కుంట హాజరయ్యారు. బలిజ సంఘం మండల అధ్యక్షుడిగా గొర్ల చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షుడిగా ఆకుల శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా ఎస్.సిద్ధప్ప, ప్రధాన కార్యదర్శిగా ఎస్.నాగేంద్ర రాయల్, కార్యదర్శిగా చంద్రమోహన్, ట్రెజరర్‌గా శ్రావణ్ కుమార్, ఈసీ మెంబర్లు కమ్మల వేమ నారాయణ, కమ్మల శ్రీనివాసులు, రాంప్రసాద్, రామస్వామి, ఉమాశంకర్, ఆకుల మల్లికార్జునను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

ప్రతిభకు పురస్కారం



మంత్రి సవిత చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న డిప్యూటీ తహసీల్దార్ జగన్నాథ్



అవార్డును అందుకుంటున్న టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ

అవార్డు అందుకుంటున్న సీఎస్‌డీటీ శారద



ఈశ్వరయ్య, హెడ్‌కానిస్టేబుల్



గ్రంథాలయ అధికారి జయరామ్



ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మీ



డీఈఓ మీనాక్షి చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న కంప్యూటర్ ఆపరేటర్ చంద్ర



మంత్రి సవిత చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న నల్లచెరువు తహసీల్దార్ రవికుమార్

పేకాట రాయుళ్ల అరెస్ట్

నల్లచెరువు: మండల పరిధిలోని బాలేపల్లి తండా సమీపంలోని పొలాల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ కేఎం లింగన్న తెలిపారు. బాలేపల్లి తండా సమీపంలో గురువారం కొందరు పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఎస్‌ఐ లింగన్న సిబ్బందితో కలిసి పేకాట శిబిరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.21,530 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని ఎస్‌ఐ తెలిపారు.

జాతీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి



పోస్టర్లు విడుదల చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ధర్మవరం: కార్పొరేట్ సంపదను పునః పంపిణీ చేయాలని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని చేపట్టిన ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి రమణ డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం విద్యుత్ మీటర్ రీడర్లతో కలిసి ఏఐటీయూసీ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యుత్ మీటర్ రీడర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్, కోశాధికారి దస్తగిరి, మీటర్ రీడర్లు పాల్గొన్నారు.